


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 6-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8



## కలలు కని కష్టపడి సాధించాలి

- పాఠశాలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్-10 కంప్యూటర్ల ల్యాబ్ మంజూరు
- త్వరలో కోదాడలో శాశ్వత భవనాలు
- నవోదయ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా చిన్నప్పటి నుంచే కష్టపడాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్‌పవార్ సూచించారు. బుధవారం సూర్యాపేటలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని సందర్శించిన

8 లో..

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం సూర్యాపేట పట్టణంలోని సెంట్రల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా లైబ్రరీకి చేరుకున్న ఆయన అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగార్థులతో...

9 లో..

## వసతులు ఎట్లున్నయ్..

### చదువు ఎట్ల సాగుతోంది

- సెంట్రల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



5 లో..

## రోడ్డు ప్రమాదాలు తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యం

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

- బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలన
- ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆదేశాలు





### గాంధీ జయంతి నాటికి చెత్తరహిత మున్సిపాలిటీగా

## మిర్యాలగూడను తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఫ్రైడే డ్రై డే పాటించేలా అవగాహన పెంచాలి
- నక్ష కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- తాగునీటి సౌకర్యాల కల్పనలపై ప్రత్యేక దృష్టిసారించాలి : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

4 లో..

# అభాసు పాలౌతున్న వన మహోత్సవం

**-ప్రభుత్వ లక్ష్యాలను చేరడంలో అధికారుల నిర్లక్ష్యం -కాగితాల పై కనిపించి, ఫీల్డ్ లో కని పించని వనం**
**-ప్రజా ధనం దుర్వినయోగం నిర్లక్ష్యపు అధికారుల పై చర్యలు శున్యం**

**పాలకవీడు, ఆగస్టు 5(ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం హయాంలో హరితహారం పేరుతో ప్రతి గ్రామానికి ఒక నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పెంచి, పెంచిన మొక్కలను ఆర్ ఆండ్ బి రోడ్డు వెంబటి, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటించి, ట్రిగార్డులు పెట్టించి, వాటర్ ట్యాంకు లతో నీటిని పోయించి మొక్కల అభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుత ప్రభుత్వములో అదే హరితహారం పేరు మార్చి వణమహోత్సవం పేరుతో మొక్కలు నాటి, వాటి పోషణ లోపం తేట తెల్లం అవుతుంది, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొదలు పెట్టినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేక పోయింది అనడం లో అతిషయోక్తి లేదు.పర్యవేక్షణ లోపం తిలా పాపం తలా పిడికెడు మొక్కలు పెంచడం కోసం నర్సరీ ఏర్పాటు మొక్కలు నాటి వాటిని పెంచే వరకు బాధ్యత ఉంటేనే అది సాధ్యం. ప్రస్తుతం ఎవరేమి చేస్తే నాకేమిలే నా జీతం నాకు వస్తుంది అధికారులు, ఎవరేమి చేస్తే నాకేమి నాకు రోజువారీ వేతనం వస్తుంది అని నర్సరీ చూసుకొనే వ్యక్తి, మొక్కలు నాటడం అయిపోయింది అని చేతులు దులుపుకొనే



గ్రామ అధికారి ఇలా అందరి నిర్లక్ష్యం తో తిలా పాపం తలా పిడికెడుతో వణమహోత్సవం కుంటుపడింది.ప్రజా ధనం దుర్వినయోగం ఒక్కో గ్రామానికి ఒక నర్సరీ ఏర్పాటు నుండి మొక్కలు పెంచటానికి ట్రాక్టర్ ట్యాంకర్ నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు కు, మొక్కలు నాటుటకు ఉపాధి కూలీలు వీరిని పర్యవేక్షించే అధికారులు ఇలా వణమహోత్సవం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని లక్షల్లో ఖర్చు చేసినా ఫలితం శున్యం ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ లక్ష్యాలకు ధీటుగా పని చేయాలి సంబంధిత ఉద్యోగులు అధికారులు, నాయకులు వచ్చినప్పుడు మొక్కలు పట్టుకొని నాటి నట్లుగా ఫోటోలకు పోజులు ఇవ్వటం కాకుండా, ఫీల్డ్ లో పని చేయకున్నా కాగితాలపై రాసుకొని చూపించటం మాని ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలు పూర్తయ్యేలా పనిచేస్తూ, ప్రజాధనం వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**నార్కట్ పల్లి ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):** సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే జైల్ భరోసా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో కరపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నది ఎందరో పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారు ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలి. క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలి అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమానికి సిఐటియు, రైతు,సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నది అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ నోటిపై చేసింది. విద్యుత్ సవరణ బిల్లు 2025 విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారు సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసింది. రోజువారి పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధించారు కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ కష్టతరం చేశారు ఉద్యోగ భద్రతను పాత్ర వేశారు అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకునేది భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహించారు జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీస్తున్నారు గత డిసెంబర్లో పత్తిపై ఉన్న 11 శాతం సుఖం తగ్గించి 40 చేసుకోవడంతో దేశంలో పత్తి ధరలు పడిపోయాయి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరాయి భారతదేశంలో ఏటా 18 లక్షల కోట్లు మార్కెట్ వస్తుండగా కనీస మద్దతు ధరలు అమలు జరగకపోవడం వల్ల రైతులు ఏట నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యవసాయ వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి ధరను తగ్గించి నిర్ణయించడం వల్ల గిట్టుబాటు ధర రావటం లేదు కనీసం మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్రం పట్టించుకోవటం లేదు రుణ విమోచన చట్టం చేయాలను కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేయటం లేదు రైతులకు గిట్టుబాటు ధరతో పాటు పంటలకు రక్షణ ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం బీమా సౌకర్యం కల్పించాలి వాపక్ష పోరాటాల ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో వంద రోజుల పని కల్పించాలి ప్రస్తుతం రోజుకు 38 రూపాయలు చెల్లిస్తున్నారు 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రం భరించాలి ఈ పథకానికి ఏటా రెండు పాయింట్ ఆరు లక్షల కోట్లు పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసింది మహాత్మా గాంధీ పేరు తొలగించి విబిజి రామ్ జి గ మార్పు చేయడమే కాక రాష్ట్రాల వాటా పది శాతం నుండి 40% నిధులు భరించాలని నిర్ణయించింది సమైక్య పోరాటం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి పేదలకు అందుతున్న అంత్యోదయ భద్రతపై వేటు వేయబోతుంది అంత్యోదయ పథకం ద్వారా నిరుపేదలకు ప్రతి కుటుంబానికి 35 కేజీల బియ్యం లేదా గోధుమలు ఇస్తున్నారు ఇప్పుడు ఇచ్చే 35 కేజీల బియ్యాన్ని రద్దుచేసి ఒక్కొక్క మనిషికి 6 కేజీలు మాత్రమే ఇవ్వాలని ఆహార భద్రత చట్టానికి సవరణ తీసుకొస్తున్నది కాబట్టి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా తీసుకుంటున్నటువంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా పై మూడు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల పదో తారీకున జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక కర్షక రైతాంగానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు, గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొప్పు శ్రవణ్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కట్ట రామచంద్రం,నన్నేసాబ్, సోమనబోయిన సైదులు,దండు శ్రీను,పాలే రమేష్, వడ్డేపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**బొత్తలపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'సురక్ష కా తిరంగా' కార్యక్రమం**



**పాలక వీడు, ఆగష్టు5(ప్రజా జ్యోతి ):** పాలకవీడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బొత్తల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం రోజున సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సురక్ష కా తిరంగా - టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు జరిగింది.పాలకవీడు సబ్ ఇన్స్పెక్టర్ కోటేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాలకవీడు ఎస్ఐ మాట్లాడుతూ, సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే డిజిటల్ భద్రతా నియమాలను తెలుసుకోవాలని పేర్కొంటూ జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టేకుల సోమవారం గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలి సర్పంచి మమతారెడ్డి**



**వలిగొండ, ఆగస్టు 5(ప్రజాజ్యోతి న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి పడమటి మమతారెడ్డి మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని సూచించారు. తల్లిపాలలో శిశువు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు సమృద్ధిగా ఉంటాయని, అవి శిశువు ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రతి తల్లి తొలి ఆరు నెలలు తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలే అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి అశోక్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి స్వరూప, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకదుర్గ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ బాలమణి, అంగన్వాడీ టీచర్ కే. దుర్గ, ఆయా చేగూరి సుగుణమ్మ, బాలింతలు, గర్భిణులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు అమృత ధార

**సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య**



**తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి):** శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే అమృత ధారాలని సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అన్నప్రాసన చేసి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ... బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని తల్లిపాలు అమృతం లాంటిది అని అందులో వ్యాధి నిరోధక శక్తి ఉండి పిల్లలకు ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది అన్నారు. గర్భిణీలు బాలింతలు ఆకుకూర, పాలు, గుడ్లు, మాంసం ఎక్కువగా తీసుకోవడంతో తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, అంగన్వాడి టీచర్లు వసంత, స్వరూప, ఉమ మహేశ్వరి, ఏఎన్ఎం రూప, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, వివో ఉమ,ఆశా కార్యకర్తలు, ఆయాలు,గర్భిణి స్త్రీలు,బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**నడిగూడెం, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన మహిళా సభలో మాట్లాడుతూ, మహిళల అవసరాలను గుర్తించి తీర్మానాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి సంక్షేమ పథకాలతో పాటు స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మహిళా సభలో ఆమోదించిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ప్రాధాన్యత మేరకు అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా మనీషా, పోలెబోయిన విజయ, కాసాని శైలజ, మహిళా ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## సూది,దారంతో బతుకు చిత్రం సేవా దృక్పథంతో సమాజ హితం

**- సంపాదనలో సగం సేవకే.. రమణయ్య ఉదారతకు దక్కిన గౌరవం**





**హాలియా,ఆగస్టు5(ప్రజాజ్యోతి):** నాలుగు పదుల కాలంగా సూది, దారంతో బతుకు చిత్రాన్ని అల్లుకుంటూనే,సమాజ హితం కోసం తన సంపాదనలోని కొంత భాగాన్ని వెచ్చిస్తున్న హాలియా పట్టణానికి చెందిన ప్రముఖ టైలర్,పుర ప్రముఖులు గడ్డం రమణయ్య అమీర్ అలీ ఫౌండేషన్ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికయ్యారు.స్వార్థం లేని సేవతో,తోటి వారి కష్టాల్లో తోడుగా నిలుస్తున్న ఆయన నిస్వార్థ సేవలను గుర్తించి ఫౌండేషన్ నిర్వాహకులు ఈ అవార్డును ప్రకటించారు.ఈ సందర్భంగా అమీర్ అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలీ మాట్లాడుతూ,నా మిత్రుడు గడ్డం అరుణ్ తండ్రి రమణయ్య గారి సేవా స్ఫూర్తిని చిన్నతనం నుంచే చూస్తూ పెరిగాం.మానవ సేవే మాధవ సేవ అనే ఉన్నతమైన ఆశయంతో ముందుకు సాగుతూ,.యువతలో సేవా దృక్పథాన్ని పెంపొందిస్తున్న రమణయ్య ను ఈ అవార్డుతో గౌరవించుకోవడం మా ఫౌండేషన్‌కు లభించిన గౌరవంగా భావిస్తున్నాం అని కొనియాడారు.సన్మానం పట్ల రమణయ్య స్పందిస్తూ..కష్టేఫలి అనే సూక్తిని నమ్ముకుని,నాకు అన్నం పెట్టే టైలరింగ్ వృత్తిని నిష్టతో చేసుకుంటున్నాను.వృత్తి ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబ అవసరాలు తీర్చుకుంటూనే,నా పరిధి మేరకు నిస్సహాయులకు బాసటగా నిలుస్తున్నాను. పదిమందికి మంచి చేయాలనేదే నా' అంతిమ సంకల్పం"అని ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థులతో కలిసి నిద్రించి... సమస్యలు ఆలకించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**- నాణ్యమైన విద్య సౌకర్యాలు అందేలా కృషి చేస్తానంటూ హామీ**

**- దామరచర్ల గిరిజన బాలుర గురుకులంలో ఎమ్మెల్యే పరిశీలన**



**దామరచర్ల, ఆగస్టు 05,(ప్రజాజ్యోతి):**
మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల హాస్టల్‌ను మంగళవారం రాత్రి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్ )ఆకస్మికంగా సందర్శించారు.హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పరిశుభ్రత, భోజనాల నాణ్యత, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగావిద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే, వారి విద్యాభ్యాసం, హాస్టల్‌లో అందుతున్న భోజనం నాణ్యత, వసతి, తాగునీటి సౌకర్యాలు, ఇతర సమస్యల గురించి అడిగితెలుసుకున్నారు...విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులుఎదుర్కొన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వప్రధానలక్ష్యమనితెలిపారు.విద్యార్థులసంక్షేమంవిషయంల ోఎలాంటినిర్లక్ష్యాన్నిసహించబోమని స్పష్టం చేశారు. అధికారులు తరచూ హాస్టళ్లను తనిఖీ చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ విద్యార్థులతో కలిసి హాస్టల్‌లోనే రాత్రి బస చేశారు.విద్యార్థుల దైనందిన జీవన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని,అవసరమైన సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు తీసుకోవడమే ఈ ఆకస్మిక పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు.విద్యార్థుల సంక్షేమం, గురుకుల విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి హాస్టల్‌లో నాణ్యమైన సేవలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల సిబ్బంది,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పార్టీ అభివృద్ధికి మండల అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే సామెల్



**తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో నూతనంగా ఎన్నికైన 9 మండలాల అధ్యక్షులు కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో నాగారం మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. తుంగతుర్తి సంఘటనలపై మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి నివేదిక పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అందజేశారని తెలిపారు. గతంలో పీసీసీ అధ్యక్షులు నియమించిన తన నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల అధ్యక్షులే కొనసాగుతారని వీరిలో ఎలాంటి మార్పు లేదని మరోసారి స్పష్టం చేశారు.నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.గ్రామాలలో ఉన్న అందరూ కాంగ్రెస్ నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లి పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టాలని అన్నారు, జూనియర్స్, సీనియర్స్ అనే తేడా లేకుండా అవసరమైతే మండల పార్టీ అధ్యక్షులు ఒక మెట్టు దిగి ఎలాంటి బేసజాలకు పోకుండా అందరిని కలుపుకొని ముందుకు పోవాలన్నారు. పదవులు ఆశించి రాని వారిని, మాజీ మండల అధ్యక్షులను నేనే స్వయంగా వారిని పిలిపించుకోవడం లేదా వారి వద్దకు వెళ్లి పలకరించడమో చేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడ్డ వారికి ఇంటి వద్దకే పదవులు వస్తాయని అన్నారు. పదవుల విషయంలో ఎవరు ఎలాంటి నారాజు పడవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గుడపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంధాలయ చైర్మన్ గంగరాజు యాదవ్, పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను,ఝాన్సీ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్ కుమార్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదన శర్మ కుటుంబానికి బ్యాచ్‌మేట్స్ అండ



**నకిరేకల్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**
నకిరేకల్ పట్టణానికి చెందిన పగిడిమర్రి మధుసూదన శర్మ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తోటి విద్యార్థులు అండగా నిలిచారు. నకిరేకల్ ప్రభుత్వ పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మధుసూదన శర్మ మృతికి బ్యాచ్‌మేట్స్ సంతాపం వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా కొనసాగుతున్న తమ స్నేహబంధాన్ని గుర్తుచేసుకుంటూ తోటి విద్యార్థులంతా కలిసి రూ.50,016లను సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సూదిని శ్రీనివాస్‌రెడ్డి, దండా అశోక్‌రెడ్డి, రావిరాల అశోక్, అలవాల సుదర్శన్, తోట ఆదిత్య, లింగాల వెంకన్న, రవిశంకర్, అమృతరావు, కిరణ్, రమేష్, రవికుమార్ తదితర బ్యాచ్‌మేట్స్ పాల్గొన్నారు..

# గాంధీ జయంతి నాటికి చెత్తరహిత మున్సిపాలిటీగా మిర్యాలగూడ ను తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఫ్రైడే డ్రై డే పాటించేలా అవగాహన పెంచాలి - నక్ష కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు -తాగునీటి సౌకర్యాల కల్పనలపై ప్రత్యేక దృష్టిసారించాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**





**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):**

గాంధీ జయంతి నాటికి మిర్యాలగూడ మున్సిపాలిటీని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.బుధవారం ఆయన మిర్యాలగూడ లో విస్తృతంగా పర్యటించారు అనంతరం మున్సిపల్ సమావేశ హాలులో మిర్యాలగూడ మున్సిపాలిటీ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త పేరుకు పోవడం వల్ల దోమలు, కుక్కల బెడద, వ్యాధులు పెరుగుతాయని, తద్వారా ప్రజలు ఇబ్బందులుపడతారని, అందువల్ల మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల న్నారు.శానిటేషన్ సిబ్బంది తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించా లని, సేకరించిన చెత్త ను డంపింగ్ యార్డ్ కు తీసుకెళ్లి బయో మైనింగ్ చేయాలనిఆదేశించారు. జవాన్లు, సిబ్బంది ఇకపై ఆన్లైన్ అటెండెన్స్ ఇవ్వాలని, ఎవరు విధులకు హాజరు కాకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులు తప్పనిసరిగా వార్డులలో పర్యటించాలని,ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని ,ప్రత్యేకించి మున్సిపాలిటీలో చెత్త వేసే ప్రదేశాలు ఉండరాదన్నారు. ప్రస్తుతం 30 చోట్ల చెత్త వేసే ప్రదేశాలను గుర్తిం చినట్లు అధికారులు తెలుపగా, వాటి సంఖ్యను పూర్తిగా తగ్గించి అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీగా మిర్యాలగూడ ను చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలు చికెన్ షాపులు, చేపల మార్కెట్ ద్వారా వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా, వ్యర్థాల న్నింటిని క్రమ పద్ధతిలో డిస్పోజ్ చేసేందుకు మున్సిపల్ కమిషనర్ చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా చెత్త బయట వేస్తే పెనాల్టీ విధించాలని, చెత్తరహితమున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో శానిటేషన్‌పై ప్రజలకు అవగాహనకల్పించాలనిఅన్నారు.ఇందుకు మున్సిపల్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ నిర్వహించాలని, ఈ శుక్రవారం నుండి “ఫ్రైడే ను డ్రైడే” చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ 2 నుండి ప్రతి ఇంటి నుండి చెత్తను నాలుగు రకాలుగాసేకరించేందుకుచెత్తబాక్సులుఏర్పాటుచేయాలన్నారు.అ లాగేమున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు హాని కలిగించే ప్లాస్టిక్ ను వినియోగించవద్దని చెప్పాలని, బయోడిగ్రే డబుల్ కవర్లు లేదా బట్ట సంచులు వాడేలా షాపులోయజమానులకు సూచించాలని, ఒకవేళ ఒకటికి రెండు సార్లు చెప్పినప్పటికీ వినకపోతే సదరు షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు.మిర్యాల గూడ మున్సిపాలిటీ లో పైలెట్ పద్ధతిలో నిర్వహిస్తున్న “ నక్ష “కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా వారంలోపు ఆర్ ఓ ఆర్ ఎంట్రీలను పెంచాలని, ఏ రోజుకు ఆరోజు డేటా ఎంట్రీ ని పూర్తి చేయాలని, భూములకుసంబంధించి సర్వే మాత్రం మిగిలి పోయి ఉన్నందున సర్వే నిర్వహించే విషయాన్ని ముందే సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలని చెప్పారు.కాగా నక్ష సర్వేలో భాగంగా 32 వార్డులకు గాను ఇప్పటి వరకు 25 వార్డులు పూర్తి చేయడం జరిగిందని,356 బ్లాకులకు గాను 332 పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.1225 ఎకరాల సర్వే చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు 30 డేటా ఎంట్రీపూర్తిచేసేలాచూడాలనికలెక్టర్ఆదేశించారు.మున్సిపాలిటీలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి ఇంటికి, ప్రభుత్వ సంస్థలకు ,అన్నిచోట్ల తాగు నీరు వచ్చేలా వార్డు అధికారులుచూడాలని, ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధి లోని అన్ని ఇండ్ల సమాచారం వార్డు అధికారుల దగ్గర ఉండాలని, ఇకపై వార్డు అధికారులతో వార్డు ప్రొఫైల్ లేకుంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అమృత్ కింద చేపట్టిన తాగునీటి ఓహెచ్ఎస్ ఆర్ లను డిసెంబర్ లోపు పూర్తి చేయాల్సిం దిగా పబ్లిక్ హెల్త్ సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏజెన్సీలను ఆదేశిం చారు. మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయమైన ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, 16 కోట్ల రూపాయలకు గాను కేవలం 20 శాతం మాత్రమే వసూలు చేయడం జరిగిందని తెలిపారు.వార్డు అధి కారులు ఈ అంశంపైప్రత్యేకదృష్టికేంద్రీకరించిపన్నునువసూలుచేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు పడేందుకు అవకాశం ఉన్నందున వనమ హోత్సవం కింద మొక్కలు నాటాలని, ఈనెల 20 శాతం లక్ష్యాలు సాధించేందుకు దృష్టి సారించాలన్నారు.మున్సిపాలిటీలో చేపట్టిన రోడ్లు ,సెంట్రల్ మీడియన్, ఫ్లైఓవర్ సుందరీకరణ పై కలెక్టర్ సమీక్షించారు .తాగునీటి సౌకర్యాల కల్పన పై ప్రత్యేక ద్రుష్టి పెట్టండి : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్ )మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోకామాటీలను, జవాన్లను తీసుకో వడం జరిగిందని, ప్రస్తుతం వారిలో కొంతమందికి వయస్సు మళ్ళీనందున కమాటిల ఏర్పాట్లపై చర్య తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగాఉంచడంలో హాస్పిటల్ ,బస్టాండ్, కూరగాయల మార్కెట్, వైకుంఠధామం, తదితర ప్రదేశాల వద్ద ప్రజలకుఇబ్బందికలగకుండాపారిశద్ధ్యన్నిపకడ్బందీగానిర్వహించా లన్నారు. శానిటేషన్ పైనే ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉందని , ఇందుకు ప్రజాప్రతినిధులుగా తాము కూడా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు .అధికారులు మున్సిపల్ సిబ్బంది ప్రజలకుఅందుబాటులో ఉండాలని, ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ పై ప్రత్యేక దృష్టి సారించా లని కోరారు.మున్సిపల్ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు, చింతపల్లి, దేవులపల్లిలో స్థలాలు ఉన్నందున సబ్ స్టేషన్ ల మంజూరు కు సహకరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. విద్యుత్తు సమస్య లేకుండా విద్యుత్ స్తంభాలు,వైర్ల కోటా మిర్యాలగూడ కు రావడంలేదని, ఈ విషయంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఆదాయ మార్గాన్ని పెంచేలా మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు ప్రత్యేకించిమున్సిపల్కౌన్సిలర్లుఅధికారులక సహకరించాలన్నారు. మిర్యాలగూడమున్సిపల్ పరిధిలోని విస్తరించి ఉన్న జాతీయ రహదారి పై నాలుగు చోట్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, అక్కడ ప్రమాదాలు జరగకుండా వై జంక్షన్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పట్టణం మొత్తం రహదారులపై తోపుడుబండ్లు,చిరు వ్యాపారాలుచేసుకునేవారు స్థలాలను ఆక్రమించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ విషయంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అంతకు ముందుజిల్లాకలెక్టర్,ఎమ్మెల్యేలుప్రాంతీయవైద్యశాలలోవికలాంగు ల ప్రత్యేక వైకల్య నిర్ధారణ కేంద్రాన్ని , ఊయల కేంద్రాన్ని, డేటా ఎంట్రీ కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వివిధరోగాలతోవచ్చినపేషంట్లతోమాట్లాడుతూవారివివరాలనుఅ డిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష,నవీన్ , స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్ , ఆర్డిఓ రమణారెడ్డి ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.




# కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త సర్వయ్య మృతి బాధాకరం

**-అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా**

**-సర్పంచ్ గోసుల రాజేష్**



**నడిగూడెం, ఆగస్టు 5 ,ప్రజా జ్యోతి:**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పచ్చిగోళ్ల సర్వయ్య మృతి బాధాకరమని గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ అన్నారు. బుధవారం సర్వయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సర్వయ్య కుమారుడు పచ్చిగోళ్ల నరేష్‌కు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సర్వయ్య పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనంతుల ఉపేందర్, వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, పచ్చిగోళ్ల స్వరూప, ఆర్ఎంపీ డాక్టర్ కొత్త ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.ు

# యువత క్రీడా పోటీలలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి


**-అండర్- 16 క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించిన.. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**



**నల్లగొండ ఆగస్టు 5,(ప్రజా జ్యోతి ):**

యువత క్రీడా పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మేకల అభినవ్ నల్లగొండలో అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌ల ప్రారంభం అయ్యాయి. ఈ మ్యాచ్ లను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువ క్రికెటర్లలో ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ లీగ్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు.మ్యాచ్‌ల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్, డీకేఎస్‌వో అక్బర్, అసోసియేషన్ సభ్యుడు షఫీయుద్దీన్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అండర్-16 లీగ్‌లో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్-16 రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఇటువంటి లీగ్ పోటీలు ఎంతో దోహదపడతాయని, యువ ఆటగాళ్లకు ఇవి మంచి వేదికగా నిలుస్తాయని క్రీడా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న సంతోష్ రెడ్డి



**మోతె, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** బుధవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మి- నరేష్ దంపతుల కుమార్తె,కుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించి అనంతరం వారు మాట్లాడుతూ.... చిన్నారులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల అరుణమ్మ, మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు,మేకల గురుకృష్ణ, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి సైదులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహనే రక్షణ కవచం

**- ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్**




**గరిడేపల్లి,ఆగష్టు 05(ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతపై అవగాహన పెంపొందించుకో వాలని గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సురక్ష కా తిరంగా -- టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్ఐ మాట్లాడుతూ,ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలో ఉన్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల విద్యార్థులు,యువత డిజిటల్ భద్రతా నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థినులకు సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌వై.శైలజ,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాల్లు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.ి

## అమ్మ పాలు అమృతంతో సమానం



**చింతలపాలెం, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిపాలు అత్యంత ముఖ్యమైనవని ఎర్రకుంట తండా సర్పంచ్ భూక్యా రవి అన్నారు. చింతలపాలెం మండలంలోని ఎర్రకుంట తండా అంగన్వాడి - 1 కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏడాది లోపు 7 నెలల వయస్సు గల ముగ్గురు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు మొదటి టీకా లా పనిచేసి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, అలాగే శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందిస్తాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకొని, తొలి ఆరు నెలల పాటు శిశువుకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బి. నగ్మా,, పంచాయతీ కార్యదర్శి నాగమణి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యం

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ - బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలన**

**- ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆదేశాలు**





**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యం అని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్ ను క్షేత్ర స్థాయిలోపరిశీలించారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఈ సందర్భంగా ఎస్.హెచ్ 02,ఎన్.హెచ్ 167లో గల తరచూప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ అయిన మిర్యాలగూడ పట్టణం లోని అద్దంకి - నార్కట్ పల్లి హైవే పై ఉన్న వెల్‌కమ్ టూ మిర్యాలగూడ జంక్షన్, నందిపాడు ఎక్స్ రోడ్డు, చిల్లాపురం క్రాస్ రోడ్డు, చింతపల్లి క్రాస్ రోడ్డు, జంకుతండా క్రాస్ రోడ్డు, మిర్యాలగూడ అప్రోచ్ రోడ్డు ప్రాంతాలను సందర్శించి అక్కడ తరచూ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.ప్రమాదాలు ఎక్కువగా జరగ డానికి ప్రధాన కారణా లు అతివేగం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ప్రమాదకరఓవర్‌టేకింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం తోపాటు,రహదారి కూడళ్ల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్ మార్కింగ్‌లుచెరిగిపోవడం, అక్రమ పార్కింగ్, రాత్రి వేళల్లో తగిన వెలుతురు లేకపోవడం, రహదారులపై అనధికారికప్రవేశాలువంటిఅంశాలని ఎస్పీ గుర్తించారు.పరిశీలన సందర్భంగా ప్రమాదాల నివారణకుతీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, జీబ్రా క్రాసింగ్‌లు, సెంటర్ లైన్లు,రోడ్ మార్కింగ్ లకు రీ-పెయింటింగ్, రంబుల్ స్ట్రిప్స్ , సీసీ కెమెరాల ఏర్పాటు, బారికేడింగ్, రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు, క్యాట్ ఐస్ ఏర్పాటు వంటి పనులనుఅత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే అన్ని జంక్షన్ల వద్ద అక్రమ పార్కింగ్ పూర్తిగా తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ట్రాఫిక్, పోలీసు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పరసమన్వయంతో పనిచేసి ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న లోపాల ను వెంటనే గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ ప్రమాదాలుజరుగుతున్న ప్రాంతాల్లో అనవసర జంక్షన్లు, అనధికారిక కట్స్ సాధ్యమైనంత వరకు మూసివేయడం, అవసరమైన చోట మాత్రమే నియంత్రిత యూ-టర్న్‌లు కల్పించడం, ప్రమాదకర కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని అధిక సంఖ్యలో నియమించి వాహనాల రాకపోకలనునియంత్రించడం చేయాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, రద్దీ సమయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, వాహనదారులు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలుపాటించడం ద్వారా అనేక ప్రమాదా లను నివారించవచ్చునితెలిపారు.జిల్లాలోరోడ్డు ప్రమాదాలనియంత్రణకు పోలీసు శాఖతో పాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన మౌలికసదుపాయాలను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ రవి,సీఐ లు పి. ఎన్. డి ప్రసాద్, సోమనర్సయ్య, నాగభూషణ్ రావు, నాగరాజు, ఎస్.ఐ లక్ష్మయ్య,డి.టి.ఆర్.బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, సంబంధిత రోడ్డు భద్రతఅధికారులు ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ , ఎక్సైజ్,ట్రాన్స్ ఫోర్ట్ అధికారులు,మరియు స్థానిక ప్రజలు, ఇతర అధికారులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యం కోసం వస్తే ప్రైవేటుకు సిఫారసు చేస్తున్నారు

**- రోగులను ఇబ్బంది పెడుతున్న సిబ్బంది తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు**



**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడప్రాంతీయ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కొంతమంది సిబ్బంది, డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రులను ప్రైవేటు అంబులెన్స్ లను ఎంకరేజ్ చేస్తూ సామాన్య పేద ప్రజలు ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే చుక్కలు చూపిస్తున్నారంటూ బుధవారం మిర్యాలగూడ లో బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం కోసం వచ్చిన పేషంట్లను ఆసుపత్రి సిబ్బంది బయటకు టెస్టులు పంపడం కానీ మెడిసిన్స్ కోసం పేషెంట్లను పంపేయడం గాని జరుగుతుం దన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అట్టి వారిపై చర్యలు తీసుకుంటూ ప్రజాప్రయోజనార్థం ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించా లని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి వన్ టౌన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు బంటుగిరి,కొంగర వెంకటరమణ,మూలా రాజిరెడ్డి,సీనియర్ నాయకులు బంటు సైదులు,రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, చిల్లంచర్ల అభి,కంచుకోమ్ములవేణు,నక్కరవి,చిలుకూరివెంకటేశ్వర్లు,మొదాల అశోక్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గోనె కవితారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి ప్రవీణ్,బంటు శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ -నూతన సబ్ స్టేషన్ ల నిర్మాణానికి అనుకూల ప్రాంతాల పరిశీలన**



**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):** విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా అనుకూలమైన పనులు చేపడుతున్నామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండలంలోని గ్రామాల ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా మరో కీలక అడుగు పడింది. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టేందుకుప్రతిపాదిత స్థలాన్ని ఆర్డీవో రమణా రెడ్డి,రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థల అనుకూలత, ప్రజలకు కలిగే ప్రయోజనాలు, భవిష్యత్ అవసరాలను అధికారులతోసమీక్షించారు. అనంతరంసబ్‌స్టేషన్‌నిర్మాణానికిసం బంధించిన అన్ని పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి, పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను మరింత బలోపేతం చేయడంతో పాటు రైతులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణంతో విద్యుత్ లోడ్ తగ్గి, వోల్టేజ్ సమస్యలు పరిష్కారమవడంతో పాటు ప్రజలకు, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన తర్వాత మండలంలోని పలు గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముర్రుపాలు పుట్టిన బిడ్డకు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో మేలు

**-సీడీపీఓ శ్రీదేవి**

**తుంగతుర్తి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి:** బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో మేలు అని తుంగతుర్తి సిడిపిఓ శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించి, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని వివరించారు. ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని చెప్పారు. తల్లిపాల ప్రాముఖ్యతపైబాలింతలకుఅవగాహనకల్పించారు. కార్యక్రమంలో భాగంగాచిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.



అనంతరం తల్లులకు పోషకాహారం, శిశు సంరక్షణపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బైరునిషా, పంచాయతీ కార్యదర్శి జగదీష్, అంగన్‌వాడీ టీచర్ శారద, ఆయాలు విజయ, రమాదేవి, ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో 6నుంచి ప్రజా చైతన్య యాత్రలు

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు**

**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):** పట్టణం లోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ సమితి సమావేశం జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరిచేందుకు సిపిఐ పార్టీఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు నల్లగొండ జిల్లా అన్ని మండలాల్లోనూ ప్రజా చైతన్య యాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ఆర్థిక విధానాలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదల, యువతకు నిరుద్యోగ సమస్యలు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణలను చేస్తూ రైతుల ఎరువులధరల పెరుగుదల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీటిని వారికి అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలు చేసేందుకు ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు వెళ్తున్నారని వారన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి లు అంజనపల్లి రామలింగం, పోలేపల్లి ఉదయ్ కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య,మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, ప్రజానాట్యమండలి నాయకులు వెన్నెల వెంకన్న,మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ధనావత్ శాంతి, ఎస్కే షమీం,మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య,బస్వర్ల పరమేష్,ఏఐవైఎఫ్ నాయకులు లోకేష్ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితుడికి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత



**నకిరేకల్ ఆగస్టు 5. ప్రజా జ్యోతి:** నకిరేకల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన తిరుగుడు అంజయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం అందింది. మంజూరైన ఎల్‌ఓసీని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశంఅంజయ్యకుటుంబ సభ్యులకు అందజేశారు. అంజయ్యకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వేముల వీరేశానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి



**పెన్‌పహాడ్ఆగస్టు5(ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తారీకునుండి 14వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రల ను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ. తాము అధికారంలోకి రాగానే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిన బిజెపి ప్రభుత్వానికి యువత తగు రీతిలో బుద్ధి చెప్పాలని ,, తాము అధికారంలోకి వస్తే విదేశీ బ్యాంకులో ఉన్న నల్లధనం వెలికి తెచ్చి ప్రతి అకౌంటులో 15 లక్షల రూపాయలు వేస్తామని ప్రజలను మోసం చేశారని,అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యజీవితావసర ధరలను తక్షణమే అరికట్టాలని, దేశ ప్రజలందరికీ ఉచితంగా విద్య, వైద్యం,న్యాయం అందించాలని రైతులు ఆరుగాలం పండించిన పంటలకు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పరిరక్షించి నాలుగు కోడ్ లను ఎత్తివేసి 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని అన్నిటికన్నా ముఖ్యంగా ఎన్నికల్లో ఈవీఎంలను ఎత్తివేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అప్పుడు ప్రజలకు బిజెపిపై నమ్మకం పెరుగుతుందని ఈవీఎంల ట్యాంపరింగ్ ద్వారా అధికారంలోకి వస్తున్న బిజెపి అసలు స్వరూపం బయటపడాలంటే బ్యాలెట్ పేపర్ పద్ధతులు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాపిత పాదయాత్రలు పూర్తి అనంతరం సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పై సమస్యల పరిష్కారం కోరుతూ 50 వేల బంధుత్వం భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు ధనుంజయ నాయుడు తెలియజేశారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**నూతనకల్ ఆగస్ట్ 05 (ప్రజాజ్యోతి):** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీవో సునీత, స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.. బుధవారం మండల కేంద్రంలోని మొక్కలు నాటి నీరు పోసి అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలో మొక్కలు నాటడంతో కాలుష్యం తగ్గుతుందని తెలిపారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, వార్డ్ నెంబర్లు శ్రీకాంత్, మధు, పంచాయతి కార్యదర్శి శర్మ సాంబయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## భవన నిర్మాణ కార్మికులకు
# రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి
**- ఏఐటీయూసీ డిమాండ్**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** భవన నిర్మాణ కార్మికులందరికీ నెలకు రూ.5 వేల పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్‌తో కూడిన సమగ్ర సామాజిక భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పోచంపల్లిలోని తాపీ సంఘం భవనంలో నిర్వహించిన ఏఐటీయూసీ పోచంపల్లి మండల 3వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్మికుల పోరాటాల ఫలితంగానే ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతన చట్టం, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ప్రతి కార్మికుడికి రూ.26 వేల కనీస వేతనం, భవన నిర్మాణ కార్మికులకు రూ.5 వేల పెన్షన్ అందించాలని కోరారు. అలాగే ఈ నెల 25న భువనగిరిలో జరిగే ఏఐటీయూసీ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ పోచంపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చేరాల లింగయ్య, అధ్యక్షుడిగా కొండమడుగు బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా కరగల్ల శ్రీనివాస్, కోశాధికారిగా కుక్క రమేష్‌తో పాటు ఇతర పదాధికారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## వరసిద్ధి వినాయక
## ఆలయంలో పూజల కోలాహలం
**- నేత్రపర్వంగా పంచామృతాభిషేకాలు, లక్ష్మీ గణపతి హోమం**
**- అన్నప్రసాద వితరణ.. పోటెత్తిన భక్తజనం**



**చౌటుప్పల్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):** కొయ్యలగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి పుణ్యక్షేత్రంలో బుధవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేకువజామున 6:30 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకాలను వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తుల ఆయురారోగ్యాలు, సకల ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ లక్ష్మీ గణపతి హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉప్పరపల్లి చెందిన సామ సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొయ్యలగూడెంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 750 మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.ప్రత్యేక పూజలు, హోమం, అన్నదాన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో, భక్తజన సందోహంతో కళకళలాడింది.

## సిరిపురం, నడిగూడెంలో
## ఎస్ఐఆర్ రీ-వెరిఫికేషన్ పరిశీలన



**నడిగూడెం, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** నడిగూడెం మండలంలోని సిరిపురం, నడిగూడెం గ్రామాల పరిధిలోని పోలింగ్ స్టేషన్లు 287, 289లో జరుగుతున్న ఎస్ఐఆర్ రీ-వెరిఫికేషన్ ప్రక్రియను తహసీల్దార్ ఎల్. మంగా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా రీ-వెరిఫికేషన్‌ను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి
**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్-సురక్షా కా తిరంగా పేరిట సైబర్ మోసాలపై విస్తృత అవగాహన**
**-2,000 మంది విద్యార్థులతో జిల్లా పోలీసుల సైబర్ జాగృతి కార్యక్రమం**
**-తెలియని లింకులు, ఓటీపీలు, యూపీఐ పిన్‌లు ఎవరితోనూ పంచుకోవద్దు**
**-సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి...జిల్లా ఎస్పీ**




**నల్గొండ, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే “సైబర్ జాగృతి దివస్” కార్యక్రమంలో భాగంగా “సురక్షా కా తిరంగా -- స్టే అలెర్ట్, స్టే అవేర్‌నెస్, స్టే సైబర్ సేఫ్” అనే సందేశంతో నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుతం సాధారణ నేరాల కంటే సైబర్ మోసాలే ఎక్కువగా జరుగుతున్నాయని, కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నకిలీ పెట్టుబడి పథకాలు, ట్రేడింగ్ యాప్‌లు, లోన్ యాప్‌లు, క్యూ ఆర్ కోడ్, కొరియర్, ఆన్‌లైన్ ఉద్యోగాలు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధిక లాభాల ఆశతో తెలియని సంస్థల్లో పెట్టుబడులు పెట్టొద్దని, ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పరాదని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల్లో కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.అనంతరం సురక్షా కా తిరంగా పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీసు అధికారులు, అధ్యాపకులు, వివిధ విద్యాసంస్థలకు చెందిన సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# మీ సమస్యలు వినిపిస్తూ ‘ మండలిలో ‘ మీ గొంతు నవుతా
**-ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి**
**-గురుకులాలు, గ్రంథాలయంలో నిరుద్యోగ యువతతో ముఖాముఖి**




**మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ):** నిరుద్యోగులు పట్టభద్రుల సమస్యల పై శాసన మండలి లో మీ సమస్యలు వినిపించే గొంతు నవుతానని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి లు అన్నారు. బుధవారంమిర్యాలగూడ నియోజకవర్గంలో నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి , ఎమ్మెల్సి ఎం.సి. కోటి రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ లతో కలిసి పలు గురుకుల విద్యాసంస్థలు మరియు జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షలకుసిద్ధమవుతున్న నిరుద్యోగ యువత తో ముఖాముఖి సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నోటిఫికేషన్ల విడుదల, కోచింగ్ సదుపాయాలు, గ్రంథాలయాల్లో మౌలిక వసతులపై వారి అభిప్రాయాలనుతెలుసుకొని,పలుసూచనలుస్వీకరించారు.ఎమ్మెల్సి ఎం.సి. కోటి రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రులు, నిరుద్యోగ యువత సమస్యలను శాసన మండలిలో బలంగా ప్రస్తావిస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానాల కోసం నిరంతరం పోరాటం చేస్తానని, పట్టభద్రుల గొంతుకగా శాసన మండలిలో నిలుస్తానని హామీ ఇచ్చారు. నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ, పట్టభద్రులు,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, రాబోయే ఎమ్మెల్సి ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . అనంతరం రెడ్డి కాలని పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొని పలు అంశాలపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.మగ్దూం పాషా,ధనావత్ చిట్టిబాబు నాయక్, గంగుల భిక్షం యాదవ్, యద్రమల్ల దినేష్, ఎండి.షోయబ్,బీడల్ల వెంకటేశ్వర్లు, పునాటి లక్ష్మీనారాయణ,భూక్య రాంబాబు, ఎక్క మనిదీప్, వల్లపట్ల వినోద్,గయాస్, గంట శ్రావణ్ రెడ్డి,రఫీ, వీర నాయక్,వద్య శివ నాయక్, రామావత్ వినోద్ నాయక్,షేక్ మస్తాన్,అలీం, దోనేటి సైదులు, తుమ్మల ఫణి కుమార్,కాతోజు వినోద్ కుమార్,కోట్రపిడత లింగారాజు, పార్టీ శ్రేణులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలలు కని కష్టపడి సాధించాలి

**-పాఠశాలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్-10 కంప్యూటర్ల ల్యాబ్ మంజూరు**

**-త్వరలో కోదాడలో శాశ్వత భవనాలు-నవోదయ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపు**






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా చిన్నప్పటి నుంచే కష్టపడాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్‌పవార్ సూచించారు.బుధవారం సూర్యాపేటలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని సందర్శించిన ఆయన విద్యార్థులు,ఉపాధ్యాయులతోఆత్మీయం ముచ్చటించారు.పాఠశాల విద్యతో పాటు డిజిటల్ లెర్నింగ్,క్రీడలు,క్రమశిక్షణ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.**డిజిటల్ విద్యకు ఊతం:**పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన సౌకర్యాల కల్పనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రిన్సిపాల్ విజ్ఞప్తి మేరకు వెంటనే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీలు) మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే 10 కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ వసతులను సీఎస్ఆర్ నిధులు లేదా జిల్లా నిధులతో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అద్దె భవనంలో ఉన్నప్పటికీ విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, పడకలు వంటి ప్రాథమిక సౌకర్యాలు ఇప్పటికే కల్పించినట్లు చెప్పారు.

**పోటీ తత్వమే విజయానికి పునాది:**విద్యార్థులు చదువుతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో నిర్వహించే హౌస్ పోటీలు,క్రీడా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు, స్పోర్ట్స్‌మన్‌షిప్ అలవడుతాయని అన్నారు. పదో తరగతి తర్వాత ఏ కోర్సు ఎంచుకున్నా దానిలో రాణించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని,సరైనది-తప్పు ఏదో గుర్తించే పరిపక్వతను అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు కోరిన టేబుల్ టెన్నిస్‌తో పాటు ఇతర క్రీడా సామగ్రి అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.**సైనిక్ స్కూల్ జ్ఞాపకాలు పంచుకున్న కలెక్టర్:**తన చిన్ననాటి సైనిక్ స్కూల్ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్న కలెక్టర్,తనతో చదివిన సహచరుల్లో పలువురు ప్రస్తుతం ఆర్మీ,నేవీ,ఎయిర్‌ఫోర్స్ వంటి రక్షణ విభాగాల్లో ఉన్నత హోదాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు.నవోదయ విద్యార్థులు భవిష్యత్తులో వైద్యులు,ఇంజినీర్లు,ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు మాత్రమే కాకుండా దేశానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సీబీఎస్‌ఈ ప్రమాణాలతో కూడిన విద్య లభించడం గొప్ప అవకాశమని అన్నారు.**కోదాడలో త్వరలో శాశ్వత క్యాంపస్:**కోదాడ సమీపంలో నవోదయ విద్యాలయం కోసం ఎంపిక చేసిన స్థలంలో శాశ్వత భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు.అకాడమిక్ బ్లాక్, హాస్టళ్లు,డైనింగ్ హాల్,క్రీడా మైదానాలతో కూడిన ఆధునిక క్యాంపస్‌ను సుమారు ఏడాదిన్నరలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.తాత్కాలిక భవనంలో పాఠశాల కొనసాగుతున్నప్పటికీ విద్యా నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండరాదని ఉపాధ్యాయులకు సూచించారు.

**టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలి:**కృత్రిమ మేధస్సు (ఏఐ),మెషిన్ లెర్నింగ్,రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపైవిద్యార్థులుప్రాథమికఅవగాహనపెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠ్యాంశాలతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు.**విద్యార్థులతో కలిసి భోజనం:**పర్యటన ముగింపులో కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కిచెన్‌ను పరిశీలించి భోజన నాణ్యత, రోజువారీ మెనూ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపైసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నవోదయవిద్యాలయప్రిన్సిపాల్ఆదినారాయణ,ఉపాధ్యాయులురాధాకృష్ణ,గంగాభవాని,జ్ఞానేశ్వరి,రాంబాబు,వైష్ణవి,స్వాతి తదితరులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి : రమణ గౌడ్



**తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రభుత్వం గీత కార్మికులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ.రమణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తుంగతుర్తిలో గీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గీతన్నల చైతన్య బస్సు యాత్ర చేరుకున్న సందర్భంగా గీత కార్మికులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలని, గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎల్గూరి గోవిందు, మండల అధ్యక్షుడు మద్దెల నర్సయ్య, చిర్ర నరేష్, తొట్ల సుధాకర్ గౌడ్, బుర్ర శ్రీను, రాజయ్య, యమగాని బిక్షం, యాకన్న, పులుసు వెంకటనారాయణ గౌడ్ వెంకన్న, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాలీ ఆటో యూనియన్‌కు నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ట్రాలీ ఆటో యూనియన్ పట్టణ నూతన కార్యవర్గాన్ని బుధవారం జరిగినసమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా తంగేళ్ల దశరథ్, గౌరవ అధ్యక్షుడిగా పొన్నమోని సహదేవ్, ఉపాధ్యక్షుడిగా పెద్దల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గోర్కంటి నవీన్, కోశాధికారిగా ఒంటెద్దు రమేష్, సహాయ కార్యదర్శిగా బండిరాళ్ల అశోక్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా మోటే మల్లేష్, పొన్నమోని బాలరాజ్, పొన్నమోని సాయిలు, చెక్క రమేష్, పెద్దల మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. యూనియన్ బలోపేతంతో పాటు ట్రాలీ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మాజీ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య, పొన్నమోని బిక్షపతి, శ్యామల, లింగస్వామి, నరసింహ తదితరులు అభినందించారు.

## పక్కా ఓటర్ల జాబితానే లక్ష్యం

**డూప్లికేట్ ఓట్లకు తావులేకుండా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):**రాష్ట్రంలో తప్పుల్లేని,పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బుధవారం సూర్యాపేట మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌డీవో,తహసీల్దార్,బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డేటా నమోదు, క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియపై సమగ్రంగా సమీక్షించిన కలెక్టర్, ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫారాన్ని మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నిర్ధారించాలని సూచించారు.ముఖ్యంగా సేకరించని ఫారాలకు సంబంధించిన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ కేటగిరీల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు.ఎక్కడైనా ఒకే వ్యక్తి పేరుతో రెండు ఓట్లు లేదా ఒకే తరహా సమాచారం నమోదై ఉంటే వెంటనే గుర్తించి సరిచేయాలని చెప్పారు.సవరణ ప్రక్రియకు గడువు పొడిగించబడిన నేపథ్యంలో లభించిన సమయాన్ని సమర్థంగా వినియోగించి తప్పుల్లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఓలు,సూపర్‌వైజర్లపై ఉందని స్పష్టం చేశారు.కలెక్టరేట్ అధికారులు కూడా మండలాల వారీగా నమోదైన డేటాను క్రాస్‌చెక్ చేస్తున్నట్లు తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారంలో ఒకే చోట ఓటు నమోదు కోసం దరఖాస్తు చేస్తున్నామని అభ్యర్థులు స్వయంగా డిక్లరేషన్ ఇస్తారని గుర్తుచేస్తూ,ఉద్దేశపూర్వకంగా డూప్లికేట్ ఫారాలు సమర్పించినా,తప్పుడు వివరాలు ఇచ్చినా సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో వేణుమాధవ్ రావు,తహసీల్దార్ సాయి గౌడ్,రెవెన్యూ అధికారులు,బీఎల్ఓ సూపర్‌వైజర్లు,బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# వసతులు ఎట్లున్నయ్,చదువు ఎట్ల సాగుతోంది

**-సెంట్రల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం సూర్యాపేట పట్టణంలోని సెంట్రల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా లైబ్రరీకి చేరుకున్న ఆయన అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు,ఉద్యోగార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు.ప్రతి గదిని పరిశీలించిన కలెక్టర్,అభ్యర్థుల వద్దకు వెళ్లి వారు ఏయే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారో,ఏ పుస్తకాలు చదువుతున్నారో,నోట్స్ ఎలా సిద్ధం చేసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు.సమయాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన కోసం కష్టపడి చదివితే తప్పకుండా ఉద్యోగం సాధించగలరని వారికి సూచించారు.లైబ్రరీలో తాగునీటి సౌకర్యం,విద్యుత్ దీపాలు,ఫ్యాన్లు,కుర్చీలు,బెంచీలు వంటి మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.పుస్తకాల లభ్యత,రోజువారీ పత్రికలు,పోటీ పరీక్షలకు ఉపయోగపడే మ్యాగజైన్లు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని,లైబ్రరీని పరిశుభ్రంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.లైబ్రరీలో ఎదురయ్యే సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అభ్యర్థులకు సూచించిన కలెక్టర్,ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రత్యేక ఓటర్ల సవరణను వంద శాతం పూర్తి చేయాలి

**-రాజకీయ పార్టీల సహకారం ఎంతో కీలకం-అదనపు కలెక్టర్ బి.హరిసింగ్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతంగా పూర్తి చేయడంలో అన్ని రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా,అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీ నాయకులను కోరారు.ఎన్నికల సంఘం కల్పించిన గడువును సద్వినియోగం చేసుకొని ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రతి పార్టీ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి తహసీల్దార్ దయానందం, బీజేపీ నాయకుడు యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు తాటికొండ సీతయ్య, రాములు, సీపీఎం నాయకులు బుర్ర శ్రీనివాస్, పల్లా సుదర్శన్, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




# రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

**-దాడిలో వాచ్‌మన్ మృతి -- గేర్ ఆయిల్ తాగి మరో వ్యక్తి ప్రాణాలు**

**-కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన.. నల్గొండ రూరల్ ఎస్సై శివ ప్రసాద్**

**నల్గొండ రూరల్ ఆగస్టు 5,(ప్రజా జ్యోతి ):** నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. చెర్లపల్లి గ్రామంలోని మనోరమ టౌన్‌షిప్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న వంగూరి యల్లయ్య (55)పై బర్రెలు మేపే విషయంలో జరిగిన గొడవలో ఓ వ్యక్తి కర్రతో దాడి చేయగా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై శివప్రసాద్ తెలిపారు.మరో ఘటనలో, పానగల్ గ్రామానికి చెందిన బాషపాక లింగయ్య (55) చెర్లపల్లిలో కుటుంబ వేడుకకు వెళ్లి మద్యం మత్తులో పొరపాటున ఆటో గేర్ ఆయిల్ తాగడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. భార్య లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై శివప్రసాద్ వెల్లడించారు.

# హుజూర్‌నగర్‌లో 'సైబర్ జాగృక్త' సదస్సు

**-గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన**

**-- అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట**

**-సీఐ చరమంద రాజు**




**హుజూర్ నగర్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమంద రాజు సూచించారు. హుజూర్ నగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రీన్ వుడ్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన 'సైబర్ జాగృక్త' అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సాంకేతికత అభివృద్ధితో పాటు సైబర్ మోసాలు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. బ్యాంకు అధికారులు, లక్కీ డ్రా నిర్వాహకుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, పిన్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.మొబైల్ ఫోన్లకు వచ్చే అపరిచిత ఏ పీకే లింకులను క్లిక్ చేయకుండా ఉండాలని, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోరాదని తెలిపారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో స్నేహాలు పెంచుకోవడం, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, పాస్‌వర్డ్‌లు పంచుకోవడం వల్ల మోసాలకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురై డబ్బులు కోల్పోతే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను కూడా సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా తెలియజేసి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రీన్ వుడ్ పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మరెడ్డి ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఇంచార్జ్ భూపాల్ రెడ్డి ఉపాధ్యాయులు,హుజూర్‌నగర్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేగం వద్దు.. భద్రత ముద్దు

**ఆటో డ్రైవర్లు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన**

**- అతివేగం.. నిర్లక్ష్య డ్రైవింగ్‌తో ప్రమాదాలు**


**- ట్రాఫిక్ సీఐ వెంకటేష్**




**చౌటుప్పల్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):** రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ వెంకటేష్ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం వలిగొండలో ఆటో డ్రైవర్లు, ప్రజలకు, చౌటుప్పల్ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రతపై సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఎస్.పి.ఆర్ గౌతమి హైస్కూల్ విద్యార్థుల
# అద్భుత సేవా అంధుల సంక్షేమ సంస్థకు ఆర్థిక సహాయం




DEEPU WELFARE ASSOCIATION



**దేవరకొండ,కొండమల్లేపల్లి, ఆగస్టు 5, ( ప్రజా జ్యోతి):** కొండమల్లేపల్లి లోని స్థానిక ఎస్.పి.ఆర్ గౌతమి హైస్కూల్ విద్యార్థులు సమాజం పట్ల తమకున్న బాధ్యతను చాటుకుంటూ ఒక గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో అంధుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రముఖ సేవా సంస్థ దీపు వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ కు విద్యార్థుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.చిన్న వయసులోనే సాటి మనుషులకు, ముఖ్యంగా దివ్యాంగులకు తోడ్పాటు అందించాలనే ఉన్నతమైన ఉద్దేశంతో విద్యార్థులు తమ వంతు విరాళాలను సేకరించి ఈ మొత్తాన్ని సంస్థ ప్రతినిధులకు బహూకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మరియు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. విద్యాబుద్ధులతో పాటు పిల్లల్లో సేవా భావాన్ని, మానవత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పుణ్యకార్యంలో భాగస్వాములై సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ, విద్యార్థుల తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజంలో మార్పు కోసం చిన్న వయసులోనే ఇలాంటి మంచి ప్రోగ్రామ్స్ లో పాల్గొంటూ, సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలిచిన గుండగాని ఆస్మిత్ గౌడ్ మరియు గుండగాని ఆదిత్య గౌడ్ లను అభినందించినారు. మరియు విద్యార్థులను ఉపాధ్యాయ బృందం మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఈ విద్యార్థులు మరెన్నో ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# సమీకృత వ్యవసాయంతో రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న రైతు





**బయ్యారం,ఆగస్టు 5. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని చోక్లాతండా గ్రామంలో యువ రైతు బానోత్ సతీష్,సంధ్య దంపతులు కేవలం 30 గుంటల వ్యవసాయ భూమిలో సమీకృత వ్యవసాయ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

వారి వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు పరిశీలించారు.రైతు దంపతులు తమ పొలంలో కాకరకాయ,బీరకాయ,గోరుచిక్కుడు, వివిధ రకాల ఆకుకూరలు సాగు చేస్తున్నారు.వీటితో పాటు 35 దేశీ (నాటు) కోళ్లను పెంచుతూ అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. ఇంకా ఒక చిన్న పౌల్ట్రీ యూనిట్ ఏర్పాటు చేసి హైబ్రిడ్ కోళ్లను పెంచుతున్నట్లు రైతు తెలిపారు.కోళ్లకు అవసరమైన దాణాను కూడా స్వయంగా తయారు చేసుకోవడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని లాభదాయకంగా నిర్వహిస్తున్నారు.ఒక గేదెను పాల ఉత్పత్తి కోసం పెంచుతూ, దానికి అవసరమైన పచ్చి మేతను కూడా తమ పొలంలోనే సాగు చేస్తున్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ విధానం సుస్థిర వ్యవసాయాన్ని సమన్వయం చేసుకొని అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఇలాంటి యువ రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు సమీకృత వ్యవసాయాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణకు భారీ ఆర్థిక సహాయం చేసిన కేంద్ర ప్రభుత్వం
## వ్యక్తం చేసిన బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్

**బయ్యారం,,ఆగస్టు 5. ప్రజా జ్యోతి**
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి పన్నుల వాటా కింద రూ. 2,370 కోట్ల నిధులను విడుదల చెయ్యడం పట్ల బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రికి నిర్మల సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని అన్నారు. మౌలిక సదుపాయాలు,



రహదారులు,విద్య,వైద్యం,గ్రామీణాభివృద్ధి వంటి పలు రంగాలకు కేంద్రం అందిస్తున్న సహకారం రాష్ట్ర ప్రగతికి దోహదపడు తుందని పేర్కొన్నారు.ఈ ఆర్థిక సహాయంతో తెలంగాణలో అభివృద్ధి పనులు మరింత వేగవంతమవు తాయని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రాష్ట్ర ప్రజలకు ప్రయోజనకరంగా మారాలని ఆకాంక్షించారు.

# కక్షపూరితంగానే నాపై నిందలు

- సర్పంచ్ ఆరోపణలు పూర్తిగా నిరాధారం
- ప్రతి రూపాయి ఖర్చుకూ నా దగ్గర రికార్డులున్నాయి
- పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి




**చౌటుప్పల్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**దండు మల్కాపురం సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ తనపై ఉద్దేశపూర్వకంగా, కక్షపూరితంగానే ఆరోపణలు చేస్తున్నారని, ఆయన మాటల్లో వాస్తవం లేదని స్థానిక పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి స్పష్టం చేశారు.తనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా సర్పంచ్ మళ్లీ పాత పద్ధతిలోనే రూ. 3,53,000 నిధులు ఎందుకు డ్రా చేయాల్సి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శిక్షణ ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత కూడా సర్పంచ్ అంత అత్యవసరంగా నిధులను విత్డ్రా చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పలువురు సర్పంచులు, కార్యదర్శులతో ముందస్తుగా సంప్రదింపులు జరిపిన తర్వాతే ఆయన పాత పద్ధతుల్లోనే డబ్బులు తీశారని ఆమె పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ పరిధిలో ఖర్చు చేసిన ప్రతి పైసాకు సంబంధించి పక్కా రికార్డులు, ఎంబీలు (కొలతల పుస్తకాలు) తన వద్ద భద్రంగా ఉన్నాయని రమాదేవి తెలిపారు. తన వద్ద అన్ని రకాల ఆధారాలు ఉన్నాయని తెలిసే సర్పంచ్ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బురదజల్లే యత్నం చేస్తున్నారని, ఈ అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు.స్థానిక రాజకీయ కలహాల్లోకి తమ వంటి పంచాయతీ అధికారులను లాగొద్దని, తమ విధులు తాము ప్రశాంతంగా చేసుకోనివ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# జగ్గుతండ జిపిలో ప్రత్యేక శానిటరీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**బయ్యారం,ఆగస్టు 5. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండ పంచాయతీలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ పనులను ప్రారంభించారు.గ్రామంలో మురుగు కాలువల శుభ్రత,పిచ్చిమొక్కల తొలగింపు,చెత్త సేకరణ,దోమల నివారణ మందుల పిచికారీ వంటి కార్యక్రమాలను చేపట్టామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదట ఒకటో వార్డు నుండి రెండో వార్డ్ వరకు, నాలుగో వార్డ్ లో స్పెషల్ శానిటరీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రతి యాకేష్,ఈసం పావని, గ్రామపంచాయతీ సిబ్బంది,కూలీలు సెక్రెటరీ శ్రీహరి పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు
-సర్పంచ్ బొల్లి జయంతి.

**బయ్యారం,ఆగస్టు 05 ప్రజా జ్యోతి**
తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు శ్రేయస్కరమని, ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆరు నెలల పాటు తల్లిపాలు అవసరమన్నారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.తల్లిపాలే ఉత్తమమైన ఆహారమని,పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ కనబరచాలన్నారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్యోతి,ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు మక్కల దుర్గారావు,సూపర్ వైజర్ పుష్ప,అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.